


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


విషప్రచారాలపై
**చట్టప్రకారం చర్యలు**
- మంత్రి నారాయణ స్పష్టీకరణ
4

గత పాపాలే వైసీపీ నేతలను
**వెంటాడుతున్నాయి**
- మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి
6

## వరద బాధితుల కోసం
# విరివిగా విరాళాలు

సీఎం చంద్రబాబుకు చెక్కులు అందజేసిన ప్రముఖులు



జీవీకే ఫౌండేషన్ ఛైర్మన్ జీవీకే రెడ్డి, జీవీ సంజయ్ రెడ్డి రూ.5 కోట్లు

## వరద బాధితుల కోసం దివీస్ భారీ విరాళం



మంత్రి లోకేష్‌కు రూ.5 కోట్ల చెక్కు అందజేత

2

# అబద్ధాల కుప్పిగంతులు!

- అసత్యాలను ప్రచారం చేయడం తొలి ఎత్తు
- దానిపై ప్రశ్నలు సంధించడం మలి ఎత్తు
- జారుడుమెట్ల రాజకీయంలో జగన్ దిట్ట
- మెడికల్ కాలేజీల యాగీ అందులో భాగమే..
- ఐదేళ్లలో రాష్ట్రానికి ద్రోహం చేసిందే జగన్..
- వైసీపీ అసమర్థ విధానాలే అందుకు నిదర్శనం
- ప్రజా ప్రభుత్వంపైకి నెపం నెడుతూ ప్రచారం

3లో



## పొలిటికల్ పెన్‌కౌంటర్



ఏపీలో ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారులపై సస్పెన్షన్ వేటు పడింది. తప్పుడు కేసులో ముంబయి సినీ నటి కాదంబరి జత్వానీని అరెస్టు చేసి, ఇబ్బందులకు గురిచేసిన వ్యవహారంలో కీలకపాత్రధారులని చెబుతున్న నాటి విజయవాడ పోలీస్ కమిషనర్ కాంతిరాణా, డీసీపీ విశాల్ గున్ని చుట్టూ ఉచ్చు బిగుస్తోంది.

రాక్షసాంశ హయాములో
రెచ్చిపోయె వైపీఎస్లు!
చంద్రబాబు పాలనలో..
తప్పలేదు సస్పెన్షన్లు!?

కలకంఠి కంటనీరు
చేటేగా.. రాజ్యానికి..!
దుర్మార్గుల పాలనను..
విసిరేసెను తూన్యానికి.!!

టాటాలు, గున్నీలు..
పీఎస్సారు ఆంజనేలు!
కాదు కదా ఎవరైనా
చట్టానికి అతీతులు!!

జగనుమాట విన్నందుకు
తప్పలేదు.. ఈ కర్మము?
పాపులతో జతకడితే
శిక్షించును ఆ ధర్మము!?

-మహాదేవ

మెడికల్ కాలేజీలపై
జగన్ చెప్పేవన్నీ అబద్ధాలే



మంత్రి సత్యకుమార్ ధ్వజం

6

## నేడు గాంధీనగర్‌కు సీఎం చంద్రబాబు

అమరావతి(చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం గుజరాత్ రాజధాని గాంధీనగర్ కు వెళ్లనున్నారు. గాంధీనగర్‌లో జరగనున్న రెన్యువబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్ (ఆర్‌ఈ ఇన్వెస్ట్)- 2024లో సీఎం చంద్రబాబు పాల్గొంటారు. రెన్యువబుల్ ఎనర్జీ సెక్టార్‌లో పెట్టుబడులకు రాష్ట్రంలో ఉన్న అవకాశాలను సదస్సులో ముఖ్యమంత్రి వివరిస్తారు. ఎనర్జీ రంగంలో పేరున్న పలు జాతీయ, అంతర్జాతీయ స్థాయి సంస్థల ప్రతినిధులతో చర్చల్లో సీఎం చంద్రబాబు పాల్గొంటారు. సీఎం చంద్రబాబు సోమవారం ఉదయం 7 గంటలకు హైదరాబాద్ నుంచి బయలు దేరి గాంధీనగర్ ఇన్వెస్టర్స్ మీట్‌కు వెళతారు. రాత్రి 9 గంటలకు అమరావతికి తిరిగి వస్తారు.

## జేపీఎస్‌లకు బిగ్‌షాక్!
# ముగ్గురిపై వేటు

- ఐపీఎస్ అధికారులు పీఎస్ఆర్ ఆంజనేయులు, కాంతిరాణా టాటా, విశాల్ గున్ని సస్పెన్షన్
- సినీనటి కాదంబరి జెత్వానీపై తప్పుడు కేసు, వేధింపుల వ్యవహారం
- డీజీపీ నివేదిక మేరకు ప్రభుత్వం చర్యలు



- వివరాలు 4 లో..

## ల్యాండ్ పూలింగ్‌కు రంగంలోకి మంత్రి నారాయణ

- రైతుల నుండి అంగీకార పత్రాల స్వీకరణ
- ఇప్పుడు భూములిచ్చే రైతులకు కోరుకున్న చోట ప్లాట్స్ ఇస్తామని వెల్లడి



- వివరాలు 5 లో..

## యుద్ధంలో గెలిచాం..
# తరువాత!?

- మహానగరానికి రక్షణ కవచంపైనే దృష్టి
- సురక్షిత స్థాయికి రాజధాని అమరావతి
- ప్రకాశం బ్యారేజీ డిశ్చార్జి సామర్థ్యం పెంపు
- బుడమేరు ప్రవాహాన్ని సులువు చేయడం..
- సమూలంగా.. డ్రెయినేజీ వ్యవస్థ ప్రక్షాళన

- వివరాలు 5 లో..

# వరద బాధితుల కోసం విరివిగా విరాళాలు

## సీఎం చంద్రబాబుకు చెక్కులు అందజేసిన ప్రముఖులు

హైదరాబాద్(చైతన్యరథం): వరద బాధితుల కోసం పలువురు దాతలు విరాళాలు అందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబును హైదరాబాద్‌లో ఆదివారం కలిసి సీఎం సహాయ నిధికి చెక్కులు అందించారు. వీరికి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపి, అభినందించారు. విరాళాలు అందించిన వారిలో....

1. జీవీకే ఫౌండేషన్ ఛైర్మన్ జీవీకే రెడ్డి, జీవీ సంజయ్‌రెడ్డి రూ.5 కోట్లు.
2. కాంటినెంటల్ కాఫీ తరపున చల్లా శ్రీశాంత్ రూ.1 కోటి 11 లక్షలు
3. చల్లా రాజేంద్రప్రసాద్ ఫ్యామిలీ ఫౌండేషన్ తరపున చల్లా అజిత రూ.1 కోటి.
4. కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఛైర్మన్ అరుణ్ అలగప్ప, ఎండీ శంకర్ సుబ్రహ్మణ్యం రూ.1 కోటి 50 లక్షలు.
5. ట్రిజియో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ వేములపల్లి అశోక్, రోహిత్ వేములపల్లి రూ.1 కోటి.
6. లారస్ ల్యాబ్స్ ఫౌండర్, సీఈఓ డాక్టర్ సత్యనారాయణ చావా, నాగరాణి చావా రూ.1 కోటి.
7. చలసాని చాముండేశ్వరి, శ్రీరామ్ రూ.25 లక్షలు
8. అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ రూ.2 లక్షలు
9. నరసింహారావు రూ.2 లక్షలు అందించారు.


కాంటినెంటల్ కాఫీ తరపున చల్లా శ్రీశాంత్ రూ.1 కోటి 11 లక్షలు, చల్లా రాజేంద్రప్రసాద్ ఫ్యామిలీ ఫౌండేషన్ తరపున చల్లా అజిత రూ.1 కోటి.


కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఛైర్మన్ అరుణ్ అలగప్ప, ఎండీ శంకర్ సుబ్రహ్మణ్యం. రూ.1 కోటి 50 లక్షలు


ట్రిజియో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ వేములపల్లి అశోక్, రోహిత్ వేములపల్లి రూ.1 కోటి


నరసింహారావు రూ.2 లక్షలు


లారస్ ల్యాబ్స్ ఫౌండర్ & సీఈఓ డాక్టర్ సత్యనారాయణ చావా, నాగరాణి చావ రూ.1 కోటి.


చలసాని చాముండేశ్వరి, శ్రీరామ్ రూ.25 లక్షలు


అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ రూ.2 లక్షలు

## వరద బాధితుల కోసం

# దివీస్ భారీ విరాళం

- మంత్రి లోకేష్‌కు రూ.5 కోట్ల చెక్కు అందజేత
- ఇప్పటికే ఆహార సరఫరా కోసం రూ.4.8 కోట్లు ఖర్చు చేసిన దివీస్

అమరావతి (చైతన్యరథం): విజయవాడను ముంచెత్తిన వరదల కారణంగా దెబ్బతిన్న బాధితులను ఆదుకునేందుకు దివీస్ సంస్థ భారీ విరాళంతో ముందుకు వచ్చింది. దివీస్ సిఈఓ దివి కిరణ్ ఆదివారం హైదరాబాదులో మంత్రి నారా లోకేష్‌ను కలిసి ఐదు కోట్ల రూపాయల చెక్కును అందజేశారు. ఈనెల 1 నుంచి 8వ తేదీ వరకు వరద బాధితులకు ఆహారాన్ని అందజేసేందుకు గాను అక్షయపాత్ర ఫౌండేషన్‌కు మరో రూ.4.8 కోట్లను దివీస్ సంస్థ అందజేసింది. మొత్తంగా రాష్ట్రంలో వరద బాధితుల కోసం 9.8 కోట్ల రూపాయల విరాళాన్ని అందించిన దివీస్ సంస్థను మంత్రి నారా లోకేష్ అభినందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పిలుపుతో వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు వస్తున్న దాతలకు లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.



## సీదిరి అప్పలరాజు మెడికల్ కండిషన్ సరిగా లేదు

- మెడికల్ సీట్లపై తప్పుడు ప్రచారం
- మాజీ ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ రాజు



అమరావతి(చైతన్యరథం): పలాస ప్రజలు ఛీ కొట్టినా మాజీమంత్రి సీదిరి అప్పలరాజు సిగ్గులేకుండా మాట్లాడుతున్నాడని మాజీ ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ రాజు విమర్శించారు. మెడికల్ కాలేజ్ సీట్లు తగ్గిస్తున్నారంటూ తప్పుడు ప్రచారం సిగ్గుచేటని ఒక ప్రకటనలో మంతెన మండిపడ్డారు. అప్పలరాజుకి మెడికల్ కండిషన్ సరిగా లేకనే మెడికల్ సీట్ల గురించి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మంత్రిగా వెలగబెట్టిన అప్పలరాజుకి రాష్ట్రంలో ఎమ్మెల్సీ సీట్ల సంఖ్య ఎంతో తెలియదు, ఆయన మెడికల్ సీట్ల గురించి మాట్లాడడం హాస్యాస్పదం. వైసీపీ హయాంలో మెడికల్ కాలేజీల నిర్మాణాలు ప్రారంభించారు తప్ప ఒక్కటి కూడా పూర్తి చేయలేదు. సగానికిపైగా కాలేజీల నిర్మాణం పునాది దశలోనే ఉంది. నిర్మాణం పూర్తికాకుండానే గతేడాది రాజమండ్రి కళాశాల ప్రారంభించారు. ప్రస్తుతం రెండో సంవత్సరం విద్యార్థులకు తరగతి గదులు లేవు. తాత్కాలిక భవనాల్లో తరగతులు నడపాలిన పరిస్థితి నెలకొంది. పులివెందుల వైద్య కళాశాలలో 48 శాతం బోధనా సిబ్బంది లేరు. జగన్‌కి ప్రచార ఆర్భాటం తప్ప 5 ఏళ్లలో ప్రజలకు చేసింది ఏమీ లేదు. అప్పలరాజు నోరు తగ్గించుకోకుంటే తిప్పలు తప్పవని మంతెన స్పష్టం చేశారు.

# అబద్ధాల కుప్పిగంతులు!

అమరావతి (చైతన్య రథం):
రాష్ట్రంలో చిత్రమైన రాజకీయం నడుస్తోంది. కనీసం ప్రతిపక్ష హోదాలేని 11మంది ఎమ్మెల్యేల పార్టీ.. కుట్ర రాజకీయలకు పదేపదే పదునుపెడుతుంది. ముందుగా ప్రభుత్వంపై విష ప్రచారాన్ని సాగించి.. తరువాత ప్రభుత్వమే ప్రజలకు ద్రోహం చేస్తున్నట్టు ప్రశ్నలు సంధించి.. ప్రభుత్వం వాటికి సమాధానం చెప్పకపోతే ఆ ద్రోహం నిజమేనంటూ మరోసారి ప్రచారంలోకి తేవడం.. ఇదీ వైసీపీ సాగిస్తోన్న సరికొత్త కుట్ర రాజకీయం. మెడికల్ కాలేజీలు, అదనపు సీట్ల సాధన విషయంలో.. వైసీపీ విషపుత్రిక సాక్షి వేదికగా కొద్దిరోజులుగా సాగుతోన్న దగుల్బాజీ రాజకీయమిదే. ఇలాంటి భ్రష్ట రాజకీయ చర్యలతోనే జగన్‌రెడ్డి తన అజ్ఞానాన్ని తానే బయటపెట్టుకుంటున్నాడు. రాష్ట్ర ప్రభుత్వంపై విషంజిమ్మడం తప్ప.. తనలో విషయంలేదని పదేపదే నిరూపించుకుంటున్నాడు. రాష్ట్రంలోని మెడికల్ కాలేజీలు, అదనపు సీట్లపై అదేపనిగా చేస్తోన్న యాగీ.. జగన్ రాజకీయ కుట్రపూరిత ఆలోచనలను తేటతెల్లం చేసేదే. ఐదేళ్లుగా రాష్ట్రంలో తాను సృష్టించిన విధ్వంసాన్ని.. ఐదు రోజుల్లో కొత్త ప్రభుత్వం చక్కదిద్దాలన్న బుద్రతక్కువ వితండ వాదనలను ప్రచారంలోకి తేవడం జగన్ పైశాచిక రాజకీయాలకు పరాకాష్ట. ఐదేళ్లపాటు ఏపీవాసులకు తాను రుచి చూపించిన దుర్మార్గపు పాలననే ఎన్డీయే సర్కారూ అనుసరించాలని.. లేదంటే చంద్రబాబు ప్రభుత్వం అత్యంత దుర్మార్గపాలన చేస్తున్నట్టేనన్న పిచ్చి వాదనలకు పదును పెట్టడం.. జగన్ మానసిక అస్థిమితానికి నిదర్శనం.

పక్క రాష్ట్రాలు కొత్త మెడికల్ కాలేజీలు, ఎంబీబీఎస్ సీట్ల కోసం ప్రదక్షిణలు చేస్తున్న పరిస్థితుల్లో మన రాష్ట్రానికి వచ్చిన సీట్లను తిప్పిపంపడం ఏ తరహా పరిపాలనకు నిదర్శనమంటూ జగన్ ప్రశ్నించడం వెనుక కుట్ర రాజకీయమే కనిపిస్తోంది. నిజానికి ఆ ప్రశ్న జగన్‌కు జగనే వేసుకోవాలి. ప్రజలకు సమాధానం చెప్పాల్సింది కూడా జగనే. వైసీపీ ప్రభుత్వ హయాంలోనే అంటే.. 2020లోనే కేంద్రం 17 వైద్య కళాశాలలను రాష్ట్రానికి మంజూరు చేసింది. ఐదేళ్ల అధికారంలో ఉండి మెడికల్ కాలేజీల నిర్మాణాలు పూర్తి చేయలేకపోయిన అసమర్థ జగన్.. అధికారంలోకి వచ్చి మూడు నెలలు కూడా కాని ప్రభుత్వాన్ని ప్రశ్నించడం చిత్రాల్లోకెల్లా విచిత్రం. గద్దెనెక్కిన కొత్త ప్రభుత్వం మెడికల్ సీట్ల భర్తీ విషయంలో ఇంకా ఎలాంటి విధానపరమైన నిర్ణయాలు తీసుకోకముందే.. సీట్లను అమ్మకానికి పెట్టారంటూ అభూత కల్పనలు, అసత్యాలను విషపుత్రిక సాక్షిలో ప్రచారానికి పెట్టింది జగన్‌రెడ్డే. ప్రజలు, ప్రభుత్వం మధ్య అగాథాన్ని సృష్టించాలనుకుట్ర పారలేదు. అయినా కుట్రవీడకుండా.. ప్రభుత్వంపై బురదచల్లే ప్రయత్నాలకు అదేపనిగా పురిపెడుతూ వచ్చాడు. మెడికల్ కాలేజీల్లో సీట్ల భర్తీపై ఏవిధమైన పాలసీ అనుసరించాలన్న అంశంపై ప్రభుత్వం ఇకా అధ్యయనాల దశలో ఉన్నపుడే.. సీట్లు అమ్మకానికి పెడుతున్నారంటూ పైశాచిక ప్రచారాన్ని గావించింది జగన్‌రెడ్డే. జగన్‌రెడ్డి పిచ్చి ప్రచారాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో.. అహం దెబ్బతిన్న జగన్ మరో అబద్ధానికి తెరలేపాడు. తాజాగా, ఎన్డీయే సర్కారు మెడికల్ కాలేజీలనే అమ్మకానికి పెట్టినట్టు తప్పుడు కథనాలను ప్రచారంలోకి తేవడం క్షమించరాని దుర్మార్గం. సార్వత్రిక ఎన్నికలలో ప్రజలిచ్చిన ఘోర పరాభవాన్ని మానసికంగా తీసుకోలేకపోతున్న వైసీపీ నేత జగన్‌రెడ్డి.. కొత్త ప్రభుత్వం తన పాలసీని ప్రకటించకముందే విషపూరిత పాలసీలను ప్రచారంలోకి పెట్టడం.. ప్రభుత్వం ప్రజాద్రోహం చేస్తుందంటూ అసత్యాలను గుప్పించడం రివాజుగా మారింది.



- అసత్యాలను ప్రచారం చేయడం తొలి ఎత్తు
- దానిపై ప్రశ్నలు సంధించడం మలి ఎత్తు
- జారుడుమెట్ల రాజకీయంలో జగన్ దిట్ట
- మెడికల్ కాలేజీల యాగీ అందులో భాగమే..
- ఐదేళ్లలో రాష్ట్రానికి ద్రోహం చేసిందే జగన్..
- వైసీపీ అసమర్థ విధానాలే అందుకు నిదర్శనం
- ప్రజా ప్రభుత్వంపైకి నెపం నెడుతూ ప్రచారం

నిజానికి -మెడికల్ కాలేజీలు మంజూరు చేసింది కేంద్రం. మెడికల్ కాలేజీలు కట్టేదీ కేంద్రమే. కేంద్రం పాలసీ ప్రకారం.. కళాశాలల నిర్మాణానికి 60 శాతం నిధులు కేంద్రమే ఇస్తుంది. కేంద్ర ప్రాయోజిత పథకం కింద ఒక్కో కళాశాల ఏర్పాటుకు రూ.195 కోట్ల చొప్పున కేంద్రం రాష్ట్రానికి ఇస్తోంది. కానీ, రాష్ట్రానికి 17 మెడికల్ కాలేజీలు తానే తెచ్చినట్టు.. తన జేబునుంచే నిర్మించేసినట్టు ఇప్పటి వరకూ జగన్ డబ్బాలు కొట్టుకున్నాడు. జగన్ చెప్తున్నట్టు 17 మెడికల్ కాలేజీల్లో.. 80శాతంమేర పనులు పూర్తైన కాలేజీలు 5 మాత్రమే. పాడేరు, పులివెందుల, మదనపల్లి, ఆదోని, మార్కాపురం. ఐదేళ్ల జగన్ పాలనా కాలంలో మిగతా 12 కాలేజీలు పునాదులస్థాయి కూడా దాటలేదు. కాలేజీ భవనాలు కట్టలేదు. విద్యార్థులకు హాస్టల్ భవనాల నిర్మాణాలు సాగలేదు. బోధన, భోధనేతర సిబ్బందిని నియమించలేదు. ఇవన్నీ చేయకుండా.. అనుమతులు ఎవరిస్తారు? ఎలా ఇస్తారన్న ఆలోచన జగన్‌కు లేదు. ఇవేమీ లేకుండానే.. 17 మెడికల్ కాలేజీలు కట్టేసినట్టు.. అందులో సీట్లు కొత్త ప్రభుత్వ అమ్మేసుకుంటున్న అసత్య ప్రచారాలు సాగించడం జగన్ మార్క్ రాజకీయం. 20-30 శాతం పనులు కూడా పూర్తవ్వని భవనాలను పూర్తి చేయాలంటే, సిబ్బందిని నియమించుకుని అడ్మిషన్లకు రెడీ అవ్వాలంటే, రెండేళ్ల పైనే పట్టినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు.

17 కొత్త వైద్య కళాశాలల ఏర్పాటుకు రూ.8,480 కోట్లు అవసరమని కేంద్రానికి నివేదించింది గత ప్రభుత్వం. ఇందులో 60 శాతం నిధులు నాబార్డు, సీఎస్ఎస్, కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక నిధినుంచి వస్తాయి. తాజా లెక్కల ప్రకారం.. ఐదేళ్లకాలంలో 25శాతం పనులే పూర్తిచేసింది జగన్ సర్కారు. అంటే, రూ.2,120 కోట్ల పనులు పూర్తి చేసి, రూ.1,451 కోట్లు చెల్లింపులే జరిపింది. పీజీ వైద్య సీట్ల కేటాయింపులకు తగ్గట్టు కేంద్రమిచ్చిన రూ.700 కోట్లనూ జగన్ సర్కారు దారి మళ్లించుకోవడమే.. అసలు వివాదానికి కారణం. కాంట్రాక్టర్లకు చెల్లింపులు చేపట్టకపోవడంతో నిర్మాణ పనులు ఆపేశారు. భవనాల పనులు పూర్తికాకపోవడం, ఫ్యాకల్టీని సిద్ధం చేసుకోలేకపోవడంతో.. 2024-25 సంవత్సరానికి అడ్మిషన్లు చేపట్టే అవకాశం లేదని జాతీయ వైద్య మండలి నిర్ద్వంగా తిరస్కరించింది. 21 ఎంపీ సీట్లతో కేంద్రం మెడలు వంచేస్తామని ప్రగల్భాలు పలికిన జగన్‌రెడ్డి.. తన అధికారాన్ని స్వార్థానికి వాడుకున్నారే తప్ప.. రాష్ట్రంకోసం వాడలేకపోయాడు.

పొరుగు రాష్ట్రం తెలంగాణ కేంద్రంనుంచి 17 మెడికల్ కాలేజీలకు అనుమతులు తెచ్చుకుంటే, అవినాష్‌రెడ్డి బెయిల్ కోసం సాగిలపడిన జగన్.. కేవలం 5 మెడికల్ కాలేజీలకు అనుమతులు తెచ్చుకుని రాష్ట్రానికి ద్రోహం చేశాడు. అక్కడికీ మెడికల్ కాలేజీల నిర్మాణానికి కేంద్రమిచ్చిన నిధులను దారి మళ్లించుకున్న జగన్..తన చేతగానితనాన్ని కొత్త ప్రభుత్వంపై రుద్దాలని ప్రయత్నించడం సిగ్గుచేటు. ఐదేళ్లకాలంలో అడుగు ముందుకు వేయలేకపోయిన జగన్..నెలరోజుల్లో ప్రజా ప్రభుత్వం మెడికల్ కాలేజీల పనులు పూర్తి చేయకపోవడం వల్ల సీట్లు వెనక్కి పోతున్నాయని.. అది రాష్ట్రానికి ద్రోహం చేయడమేనని బరితెగింపు విమర్శలకు దిగడం కుట్ర రాజకీయమే.

మరింత లోతుల్లోకి వెళ్తే.. ఈ ఏడాది 5 మెడికల్ కాలేజీలకు ఎన్ఎంసి అనుమతులు తెచ్చుకోవటంలో గత జగన్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ఎన్ఎంసి నోటీసులకు సమాధానం చెప్పలేక మౌనం వహించింది. భవన నిర్మాణాలు పూర్తి కాలేదు. కాంట్రాక్టర్లకు డబ్బులు ఇవ్వకపోవటంతో, వాళ్ళు మధ్యలో వదిలి వెళ్ళిపోయారు. క్షేత్రస్థాయిలో భవనాల పరిస్థితి పరిశీలించిన ఎన్ఎంసి, ఇప్పటికీ నిర్మాణాలు పూర్తి కాలేదని, వైద్య, బోధన సిబ్బంది కొరత 64శాతం పైనే ఉందని, బ్లడ్ బ్యాంక్‌కు అనుమతులు లేవని తేల్చింది. ఈ ఏడాది మే, జూన్‌లో మదనపల్లి, మార్కాపురం, పాడేరు, పులివెందుల, ఆదోని వైద్య కళాశాలల్లో తనిఖీలు నిర్వహించిన ఎన్ఎంసీ.. బోధకులు, మౌలిక సదుపాయాల కొరత ఉందని పేర్కొంటూ అనుమతులు నిరాకరించింది.

సగం సగం పనులు.. ఆర్భాటాలు.. అబద్ధాలు...

2024-25 విద్యా సంవత్సరంలో పాడేరు, పులివెందుల, మదనపల్లి, ఆదోని, మార్కాపురంలోని వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్‌లో ప్రవేశాల అనుమతి కోరుతూ వైకాపా ప్రభుత్వం ఎన్ఎంసీకి దరఖాస్తుచేసింది. కానీ.. తరగతుల నిర్వహణకు తగ్గట్లు నిర్మాణాలు జరగకపోవడం, బోధన సిబ్బంది కొరత తీవ్రంగా ఉన్నందున తనిఖీల అనంతరం ప్రవేశాల నిర్వహణకు ఎన్ఎంసీ నిరాకరించింది. దీనిపై అప్పీలు చేస్తే, కేవలం రెండు కాలేజీలపై స్పందించింది. పులివెందుల కళాశాలలో 50 సీట్ల భర్తీకి ఆమోదం తెలుపుతామని, అయితే లోపాలు సరిదిద్దుతామని రాష్ట్ర ప్రభుత్వం 'అండర్ టేకింగ్' ఇవ్వాలని స్పష్టంచేసింది. అదేవిధంగా పాడేరు వైద్య కళాశాలలో 50 ఎంబీబీఎస్ సీట్ల భర్తీకి ఆమోదం తెలుపుతూ లోపాలు సరిదిద్దుతామని రాష్ట్ర ప్రభుత్వంనుంచి అండర్ టేకింగ్ కోరింది. పాడేరు వైద్య కళాశాలకు పూర్తిగా కేంద్రం నిధులిస్తున్నందున అందులో సీట్ల భర్తీకి వీలుగా ఎన్ఎంసీకి అండర్ టేకింగ్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. పులివెందుల మెడికల్ కాలేజీ నిర్మాణం పూర్తి కాలేదు. 48శాతం బోధనా సిబ్బంది లేరు. బోధనా సిబ్బంది, మౌలిక సదుపాయాలను వెంటనే సమకూర్చే అవకాశం లేనందున పులివెందుల కళాశాలకు అండర్ టేకింగ్ ఇచ్చే పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వానికి లేదు. ఇదే సమయంలో మిగిలిన మదనపల్లి, ఆదోని, మార్కాపురం కళాశాలల్లో అసలు కనీసం భవనాల నిర్మాణం కూడా జరగక పోవటంతో, అసలు తరగతులు ప్రారంభమయ్యే అవకాశాలు లేవు. నిజానికి ఈ పరిస్థితిని చక్కదిద్దడానికి -కొత్త ప్రభుత్వం తన పాలసీని ఇంకా రూపొందించలేదు. అయినప్పటికీ -తన వైఫల్యాలన్నీ కొత్త ప్రభుత్వం చేతగానితనంగా ప్రచారం చేస్తూ.. ప్రభుత్వంపై బురదజల్లుతున్నాడు జగన్‌రెడ్డి. కేంద్ర ప్రభుత్వమిచ్చిన నిధులు మింగేసి, కనీస పనులు కూడా చేయకుండా, ఏమి తెలియని నంగనాచిలాగా, ఇప్పుడు బెంగళూరులో కూర్చుని విష ప్రచారం చేస్తూ.. కుప్పిగంతులు వేస్తున్నాడు జగన్‌రెడ్డి!

చైతన్యరథం

# జేపీఎస్‌లకు బిగ్‌షాక్!

# ముగ్గురిపై వేటు

- ఐపీఎస్ అధికారులు పీఎస్ఆర్ ఆంజనేయులు, కాంతిరాణా టాటా, విశాల్ గున్ని సస్పెన్షన్
- సినీనటి కాదంబరి జెత్వానీపై తప్పుడు కేసు, వేధింపుల వ్యవహారం
- డీజీపీ నివేదిక మేరకు ప్రభుత్వం చర్యలు




అమరావతి(చైతన్యరథం): ఇండియన్ పోలీస్ సర్వీస్ (ఐపీఎస్)ను జగన్ పొలిటికల్ సర్వీస్ (జేపీఎస్)గా మార్చి, చట్టాలను లెక్కచేయ కుండా తాడేపల్లి మాఫియా ముఠా ఆదేశాలను అడ్డగోలుగా పాటించిన ముగ్గురు ఐపీఎస్ అధికారులు సస్పెండ్ అయ్యారు. ముంబై నటి కాదంబరి జెత్వానీని తప్పుడు కేసులతో వేధించిన ముగ్గురు ఐపీఎస్ అధి కారులపై సస్పెన్షన్ వేటు వేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. నాటి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఆదేశాలతో, ప్రభుత్వ యంత్రాంగం మొత్తం, ఒక మహిళని వేధిం చిన ఘటనలో వీరు సస్పెండ్ అయ్యారు. జగన్‌ని నమ్ముకుని, జగన్ చెప్పినట్టు చేసి, చట్టాన్ని లెక్క చేయని అప్పటి ఇంటలిజెన్స్ చీఫ్ పీ సీతారామంజనేయులు, విజయవాడ కమిషనర్‌గా పని చేసిన కాంతి రాణా టాటా, నాటి విజయవాడ డీసీపీ విశాల్ గున్నీలపై సస్పెన్షన్ వేటు పడింది. డీజీపీ ఇచ్చిన నివేదిక మూడు రోజుల కిందటే ప్రభుత్వానికి చేరింది. ఈ నివేదిక అధారంగా ముగ్గురు ఐపీఎస్ అధికారులను సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు 1590, 1591, 1592 నెంబర్ జీవోలు జారీ అయ్యాయి.

తప్పుడు కేసులో ముంబయి సినీ నటి కాదంబరీ జెత్వానీని అరెస్టు చేసి, ఇబ్బందులకు గురిచేసిన వ్యవహారంలో కీలకపాత్రధారులుగా ఐపీఎస్ అధికారులపైనే తీవ్రస్థాయి ఆరోపణలు రావడంతో దీనిపై డీజీపీ ద్వారకా తిరుమలరావు విచారణకు ఆదేశించారు. ఆయన ఆదేశాలతో విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్‌బాబు.. ఇబ్రహీంపట్నం స్టేషన్లో కాదంబరీ జెత్వానీ, ఆమె కుటుంబసభ్యులపై నమోదైన కేసు ఫైళ్లను పరిశీలించారు. కేసు నమోదు, దర్యాప్తులో అనేక లొసుగులు ఉన్నట్లు గుర్తించారు. వీటిపై నివేదికను రూపొందించి డీజీపీకి అందజేశారు.

### ముగ్గురూ కలిసే..

ఈ ఏడాది ఫిబ్రవరి రెండో తేదీన ఉదయం 6:30 గంటలకి ఎఫ్ఐఆర్ నమోదు చేసిన విశాల్ గున్ని బృందం డీజీపీకి ముందస్తు సమాచారం ఇవ్వకుండానే ముంబైకి వెళ్లినట్టు ప్రభుత్వం గుర్తించింది. అదేరోజు ఉదయం ఏడున్నర గంటలకి ముంబై వెళ్లే విమానం ఎక్కినట్టు విచారణలో వెల్లడైంది. సినీనటి జెత్వానీ అరెస్టుకు సంబంధించినటువంటి అంశాన్ని డీజీపీకి సమాచారం ఇవ్వకుండా ఉండటంపైనా అభియోగాలు నమోదు అయ్యాయి. అదే సమయంలో ఎఫ్ఐఆర్ నమోదైన కొన్ని గంటల్లోనే ఎలాంటి ఆధారాలు లేకుండానే అరెస్టు వ్యవహారంలో నిర్ణయం తీసుకోవడంపైనా అభియోగాలు నమోదయ్యాయి. ఈ వ్యవహారంలో మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు, అప్పటి విజయవాడ సీపీ కాంతిరాణా టాటా, విజయవాడ డీసీపీ విశాల్ గున్నీలు గూడుపుఠాణీతో వ్యవహరించినట్టు అధికారులు గుర్తించారు.

ముంబై నటి కేసులో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి, ఆమెను వేధించిన వ్యవహారంపై ఇబ్రహీంపట్నం పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ కేసులో ఇప్పటికే ఏసీపీ హనుమంతరావు, సీఐ సత్యనారాయణను సస్పెండ్ చేశారు. వైసీపీ నాయకుడు కుక్కల విద్యాసాగర్ రావుతో కలిసి పోలీసు అధికారులు తప్పుడు కేసులు పెట్టి, తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి జెత్వానీపై తీవ్ర వేధింపులకు పాల్పడ్డారు. దీని వెనుక కుట్ర బయటపడటంతో వారిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేస్తారన్న ప్రచారం జరిగింది. కుక్కల విద్యాసాగర్‌పై కేసు పెట్టిన పోలీసులు ఇంకా ఐపీఎస్ అధికారులపై ఎలాంటి కేసులు పెట్టలేదు. అయితే డీజీపీ నివేదిక ఆధారంగా వారిపై సస్పెన్షన్ వేటు వేస్తూ నిర్ణయం తీసుకున్నారు. నిజానికి వీరు ఐదేళ్ల కాలంలో చేసిన అరాచకాలు అన్నీ అన్నీ కావు. వాటికి సంబంధించిన నేరాలు, ఘోరాలు ఇంకా బయటకు రావాల్సి ఉంది.

### కేసులు నమోదు చేయాలన్న ముంబై నటి

మరోవైపు ఫోర్జరీ పత్రంతో తనపై తప్పుడు కేసు నమోదు చేసి, అరెస్టు చేసి ఇబ్బందులకు గురిచేసిన వ్యవహారంలో అప్పటి నిఘా విభాగాధిపతి సీతా రామాంజనేయులు, కాంతిరాణా తాతా, విశాల్‌గున్ని, వైఎస్సార్సీపీ నేతకుక్కల విద్యాసాగర్‌లపై కేసు నమోదు చేయాలని ముంబయి నటి ఫిర్యాదు చేశారు. శుక్రవారం, శనివారం వరుసగా రెండు రోజుల పాటు తన న్యాయవాదులు పీవీజీ ఉమేష్ చంద్ర, పాల్‌తో కలసి ఆమె విజయవాడ కమిషనరేట్ పరిధిలోని ఇబ్రహీంపట్నం స్టేషన్‌కు వెళ్లారు. సీఐ చంద్రశేఖర్‌కు పలు వివరాలు ఇచ్చి, ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ముంబై నటి ఫిర్యాదు మేరకు కుక్కల విద్యాసాగర్, మరికొందరిని నిందితులుగా పేర్కొన్నారు.

### తండ్రి హయాంలో ఐఏఎస్‌లు, కొడుకు పాలనలో ఐపీఎస్‌లు

గతంలో తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ధికారాన్ని అడ్డుపెట్టుకుని ఐఏఎస్ అధికారులని బలి చేసాడు. ఇప్పుడు తనయుడు జగన్ రెడ్డి తన అధికారాన్ని అడ్డు పెట్టుకుని ఐపీఎస్ అధికారులను బలి చేసాడు.. జగన్‌ని నమ్ముకుంటే, ఆయనతో పాటు జైలుకి వెళ్ళాల్సిందే అనేది మరోసారి రుజువయింది. దేశంలోనే అత్యున్నతమైన సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో విజయం సాధించి, ఐపీఎస్ ఎంచుకున్న వీరు చివరికి ఒక నటి కేసులో అడ్డంగా దొరికి, అవమానకరంగా సస్పెండ్ అవ్వడం దేశంలోనే సంచలనం కలిగించింది. ఐపీఎస్ అధికారులు ఎలా వ్యవహరించకూడదో చెప్పేందుకు ఈ ముగ్గురి ఉదంతం ఒక కేస్ స్టడీ కానుంది.

---

## సముద్రంలో ఫిషింగ్ బోటు దగ్ధం

- ఐదుగురు మత్స్యకారులు క్షేమం
- తప్పిన పెను ప్రమాదం



విశాఖపట్నం(చైతన్యరథం): విశాఖలోని ఫిషింగ్ హార్బర్ నుంచి సముద్రంలో చేపల వేటకు వెళ్లిన బోటు దగ్ధమయిన ప్రమాదంలో అందులో ఉన్న ఐదుగురు మత్స్యకారులు సురక్షితంగా బయటపడ్డారు.వాసుపల్లి అప్పయ్యమ్మకు చెందిన ఓ బోటులో ఐదుగురు మత్స్యకారులు ఆదివారం సముద్రంలో వేటకు బయలుదేరి వెళ్లారు. తీరానికి 35 మైళ్ల దూరం వెళ్లగానే బోటులో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఇంజిన్ నుంచి ఒక్కసారిగా మంటలు వ్యాపించి బోటు పూర్తిగా దగ్ధమైంది. బోటులో ఉన్న ఐదుగురు మత్స్యకారులు సముద్రంలోకి దూకారు. ఇది గమనించిన కోస్ట్ గార్డు సిబ్బంది వారిని రక్షించి మరో బోటులో ఎక్కించి తీరానికి చేర్చారు. ప్రమాదానికి గురైన బోటు విలువ సుమారు రూ.35 లక్షలు ఉంటుందని మత్స్యకారులు తెలిపారు.

### ప్రమాదంపై మంత్రి అచ్చెన్నాయుడు ఆరా

సముద్రంలో చేపల వేటకు వెళ్లిన బోటు ప్రమాదంపై రాష్ట్ర వ్యవసాయ,మత్స్యశాఖల మంత్రి అచ్చెన్నాయుడు ఆరా తీశారు. మత్స్యకారుల పరిస్థితిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఐదుగురు మత్స్యకారులు సురక్షితంగా ఉన్నారని విశాఖ మత్స్యశాఖ అధికారిణి విజయ.. మంత్రికి వివరించారు. రూ.35లక్షల మేర ఆస్తి నష్టం జరిగిందని మత్స్యశాఖ అధికారులు తెలిపారు. ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మత్స్యకారులకు అవగాహన పెంచాలని మంత్రి సూచించారు.

---

## విషప్రచారాలపై చట్టప్రకారం చర్యలు

- మంత్రి నారాయణ స్పష్టీకరణ
- సాధారణ స్థితికి విజయవాడ
- మళ్లీ వరద అంటూ వైసీపీ తప్పుడు ప్రచారంపై డీజీపీకి ఫిర్యాదు
- బుడమేరు ప్రక్షాళనలో రాజీపడబోం



విజయవాడ(చైతన్యరథం): వైసీపీ నేతల విష ప్రచారాలపై చట్టప్రకారం చర్యలు తప్పవని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. విజయవాడ వరదలపై మాజీ సీఎం జగన్ బురద రాజకీయాలు చేస్తున్నార న్నారు. విజయవాడ నగరంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆదివారం మంత్రి నారాయణ పర్యటించారు. కండ్రికలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. మంత్రి స్వయంగా ఇళ్లలోకి వెళ్లి బాధితులను పరామర్శించారు. అనంతరం మంత్రి నారాయణ మాట్లాడుతూ విజయవాడలో పరిస్థితి సాధారణ స్థితికి చేరుకుందని తెలిపారు. ఫైరింజన్లతో ఇళ్లనుశుభ్రం చేయిస్తున్నామన్నారు. మళ్లీ వరద అంటూ శనివారం రాత్రి జరిగిన తప్పుడు ప్రచారం.. వైసీపీ కుట్రగా అనుమానిస్తున్నామన్నారు. దీనిపై డీజీపీకి ఫిర్యాదు చేశామని తెలిపారు. చంద్రబాబు పాలనా దక్షత చూసి ఓర్వలేక వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. విష ప్రచారాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

### బుడమేరుకు సామర్థ్యానికి మించి వరద

విజయవాడ నగరంలో ప్రస్తుతం ఎక్కడా నీరు లేదు పూర్తిగా బయటకు వెళ్లిపోయింది. బుడమేరుకు స్థాయికి మించి వరద రావడం, మూడు ప్రాంతాల్లో గండ్లు పడటం వల్లే ఈ ఉపద్రవం ఏర్పడింది. వైసీపీ నాయకులు ఏం మాట్లాడుతున్నారో వారికే తెలియదు. బుడమేరు ప్రక్షాళన చేసి తీరుతాం. ఈ నెల 1వ తేదీ ఉదయం 8 గంటలకు బుడమేరులో ఒక అడుగు మాత్రమే వరద ఉంది. ఆ తర్వాత రెండు గంటలకు మూడు అడుగులకు పైగా వరద పెరిగిపోయింది. అప్పటి నుంచి సీఎం చంద్రబాబు పది రోజుల పాటు నిర్విరామంగా సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షించి, బాధితులకు భరోసాగా నిలిచారు. బుడమేరు ప్రక్షాళనకు త్వరలోనే ఒక కమిటీ వేస్తాం. బుడమేరు ప్రక్షాళనలో కబ్జాదారులకు కొంత ఇబ్బంది ఉండవచ్చు. బుడమేరులో ఎంత మేర ఆక్రమణలు ఉన్నాయో వాటన్నింటిని తొలగిస్తాం. బుడమేరు ఆక్రమణలో పేదలు ఎవరు ఉన్నా వారికి ఇబ్బందులు లేకుండా వారికి టిడ్కో ఇళ్లు ఇస్తామని మంత్రి నారాయణ హామీ ఇచ్చారు.

### ఆక్రమణలు తొలగింపుపై రాజీపడం..

బుడమేరు ఆక్రమణల తొలగింపు విషయంలో ఎక్కడా రాజీపడం. ఈఆక్రమణ వల్ల లక్షలాది మంది ఇబ్బందులు పడ్డారు. త్వరలోనే రామలింగేశ్వర నగర్ వద్ద కృష్ణా రిటైనింగ్ వాల్‌ను కూడా ఎత్తు పెంచుతాం. నగరంలో స్టాం వాటర్ డ్రైవ్ పనులు వైసీపీ ప్రభుత్వం పూర్తి చేసి ఉంటే ఇంత విషమ పరిస్థితి వచ్చేది కాదు. నగరంలో వరద నష్టానికి సంబంధించి ఎన్యుమరేషన్ ప్రక్రియ పూర్తి అయింది. ఎవరికి ఎంత నష్ట పరిహారం ఇవ్వాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకుంటారని మంత్రి నారాయణ వెల్లడించారు.

### జగన్‌కి వరదలపై మాట్లాడే అర్హత లేదు..

విజయవాడలో వచ్చిన భారీ వర్షాలతో చిరు వ్యాపారులు పెద్దమొత్తంలో నష్టపోయారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారిని ఆదుకుంటాయి. వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లకు త్వరలోనే మరమ్మతులు పూర్తి చేస్తాం. వరద పూర్తిగా తగ్గుముఖం పట్టగానే విజయవాడలో ఆగిపోయిన స్టాం వాటర్ డ్రెన్ పనులు ప్రారంభిస్తాం. మాజీ సీఎం జగన్‌కి వరదలపై మాట్లాడే అర్హత లేదు. ఎప్పుడూ జగన్ వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించలేదని మంత్రి నారాయణ విమర్శించారు.

చైతన్యరథం

## ల్యాండ్ పూలింగ్‌కు రంగంలోకి మంత్రి నారాయణ

- రైతుల నుండి అంగీకార పత్రాల స్వీకరణ
- ఇప్పుడు భూములిచ్చే రైతులకు కోరుకున్న చోట ప్లాట్స్ ఇస్తామని వెల్లడి



అమరావతి (చైతన్యరథం): రాజధాని అమరావతిలో ల్యాండ్ పూలింగ్ కోసం పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి నారాయణ రంగంలోకి దిగారు. ల్యాండ్ పూలింగ్ ద్వారా భూములు ఇచ్చే రైతుల ఇళ్లకు ఆదివారం సాయంత్రం స్వయంగా వెళ్లి అంగీకార పత్రాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎర్రబాలెం గ్రామంలోని 11 మంది రైతుల నుంచి 12.27 ఎకరాలు తీసుకున్నారు. ల్యాండ్ పూలింగ్ కింద భూములిచ్చే వారికి రాజధానిలో ప్రభుత్వ భూమి ఉన్న ప్రాంతంలో కోరుకున్న చోట స్థలాలిస్తామని చెప్పారు. ఎవరైనా భూములు ఇవ్వాలనుకుంటే వారి ఇళ్లకే వెళ్లి తీసుకుంటామని మంత్రి నారాయణ తెలిపారు. భూములిచ్చిన మరుసటి రోజే రైతులకు ప్లాట్ ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. గతంలో రాజధానికి భూములు ఇవ్వని రైతులు నేడు స్వచ్ఛందంగా భూములు ఇవ్వడానికి సిద్ధపడుతున్నారన్నారు. భూములు ఇచ్చే రైతులు తమని సంప్రదిస్తే వారి ఇళ్లకే వెళ్లి భూములు తీసుకుంటామని తెలిపారు. గతంలో భూములు ఇచ్చిన రైతులకు లాటరీ పద్ధతిలో ఫ్లాట్స్ ఇచ్చామన్నారు. ప్రస్తుతం కొంత మేర భూమి మాత్రమే అవసరం ఉన్నందున ఇప్పుడు భూములు ఇచ్చే రైతులకు ఓపెన్ ఆఫర్ ఇస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ భూమి ఉన్న చోట రైతులు కోరుకున్న ఫ్లాట్స్ ఇస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. భారీ వర్షాలు వరదల కారణంగా రాజధానిలో జంగిల్ క్లియరెన్స్ పనులు నిలిచిపోయాయి. తిరిగి ఈనెల 17 నుంచి జంగిల్ క్లియరెన్స్ పనులు చేపడతామని తెలిపారు.

## మెరుగైన రహదారులు నిర్మిస్తాం

- ప్రజల సౌకర్యార్థం ఆర్టీసీకి మరిన్ని కొత్త బస్సులు
- త్వరలోనే ఎలక్ట్రిక్ బస్సులు కూడా
- ప్రజా సంక్షేమమే ఎన్డీఏ ప్రభుత్వ ధ్యేయం
- మంత్రులు రాంప్రసాద్ రెడ్డి, సత్యకుమార్ స్పష్టీకరణ





ధర్మవరం(చైతన్యరథం): రాష్ట్రంలో మెరుగైన రహదారులు నిర్మిస్తామని, రాష్ట్ర ప్రజల సౌకర్యం మరిన్ని ఆర్టీసీ బస్సులతో పాటు ఎలక్ట్రిక్ బస్సులు కూడా త్వరలో అందుబాటులోకి తెస్తామని రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ప్రజా సంక్షేమమే ఎన్డిఏ ప్రభుత్వ ధ్యేయమన్నారు. శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలో ఆరు నూతన బస్సులను ఆదివారం మంత్రులు పూజలు నిర్వహించి ప్రారంభించారు. అనంతరం మంత్రులు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేశారే కానీ సమస్యలు పరిష్కరించకపోవడం వలన ఆర్టీసీ ఉద్యోగుల భద్రత, జీవన విధానం కుంటుపడిందని మండిపడ్డారు. అంతేకాకుండా వైసీపీ కార్యాలయాల కోసం ఆర్టీసీ స్థలాలను కూడా తాకట్టు పెట్టారని గుర్తు చేశారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన 90 రోజులకే ప్రతిరోజు రాష్ట్రంలో మూడు నూతన బస్సులను ప్రవేశ పెడుతున్నాయని, వచ్చే ఐదు సంవత్సరాలలో ఐదువేల నూతన బస్సులను తెప్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే 600 కొత్త బస్సులు రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో నడుస్తున్నాయని తెలిపారు. చిత్తశుద్ధితో సంకల్ప సాధన దిశగా వెళుతున్న ఎన్డీఏ ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని వారు కోరారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో అభివృద్ధి కనిపిస్తోందని, మరింత అభివృద్ధి దిశగా సాగుతుందన్నారు. ఇందుకుగాను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ప్రత్యేకంగా జిల్లా తరఫున మంత్రులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి గ్రామానికి నూతన రోడ్లు వేస్తామని, పాడైన రోడ్లకు మరమ్మతులు చేయిస్తామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో జాతీయ రహదారుల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అనుమతించినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం సహకరించ లేదన్నారు. అనంతరం నూతన బస్సులో మంత్రులు కొద్దిసేపు ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో ప్రజా రవాణా అధికారి మధుసూదన్, అధికారులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధంలో గెలిచాం.. తరువాత!?

- మహానగరానికి రక్షణ కవచంపైనే దృష్టి
- సురక్షిత స్థాయికి రాజధాని అమరావతి
- ప్రకాశం బ్యారేజీ డిశ్చార్జి సామర్థ్యం పెంపు
- బుడమేరు ప్రవాహాన్ని సులువు చేయడం..
- సమూలంగా.. డ్రెయినేజీ వ్యవస్థ ప్రక్షాళన

అమరావతి (చైతన్య రథం): అనూహ్యంగా కురిసిన భారీ వర్షాలు, పోటెత్తిన వరదలకు చిగురుటాకులా వణికిపోయిన విజయవాడ నగరం నెమ్మదిగా తేరుకుంటోంది. యుద్ధప్రాతిపదికన ప్రభుత్వం చేపట్టిన వరద నివారణ చర్యలు, బాధితులకు సహాయక చర్యలతో.. ఇప్పుడిప్పుడే పరిస్థితి కుదుటపడుతోంది. క్రైసిస్ మేనేజ్‌మెంట్‌లో అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహించిన 'ఆపరేషన్ ఫ్లడ్' అద్భుత ఫలితాలు ఇచ్చిందనడానికి.. తేరుకున్న నగరమే నిదర్శనం. ఇక వరద మిగిల్చిన అపార నష్టాన్ని అధిగమించడానికీ ముఖ్యమంత్రి చంద్రబాబు విశ్వప్రయత్నమే చేస్తున్నారు. ఇక్కడి పరిస్థితిని కేంద్రానికి నివేదించి.. తగు సాయం అందుకోవడానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు చేస్తోన్న గట్టి ప్రయత్నాన్ని చిన్నది చేసి చూడలేం. మరోపక్క –బుడమేరు విలయాన్ని కళ్లారా చూసిన.. చంద్రబాబు పిలుపును అందుకున్న దాతలూ.. సహాయ నిధికి శక్తిమేర విరాళాలు అందిస్తున్నారు. ఇంతవరకూ బాగానే ఉంది. కాని, భారీ వరద విజయవాడ మహానగరం ముందు ఒక ప్రశ్నను వదిలివెళ్లింది. భవిష్యత్‌లో మరోసారి కనుక విరుచుకుపడితే.. నగరం పరిస్థితి ఏమిటి? ఇదే చర్చనీయాంశమవుతున్న అంశం. విపత్తు ఏ క్షణాన విరుచుకుపడుతుందో అంచనా వేయడం అంత సులువేమీ కాదు. లిప్తకాలంలో సంభవించే ప్రమాదాన్ని నివారించేందుకు అప్పటికప్పుడు చేయగలిగేదీ ఏమీ ఉండదు. వరద బాధితులను పరామర్శించి.. ప్రభుత్వ సహాయక కార్యక్రమాలను పర్యవేక్షించిన అనేక సందర్భాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు అన్యాపదేశంగా ప్రస్తావించిన అంశం ఇదే. ప్రకృతినుంచైనా.. మానవ తప్పిద ప్రమాదమైనా.. వచ్చిన వరద లోపాల్ని ఎత్తి చూపి కళ్లు తెరిచేలా చేసిందన్నది నిజం. దశాబ్దాలుగా పెను నిర్లక్ష్యానికి గురైన ఈ ప్రాంతంలో దిద్దుబాటు చర్యలు చేపట్టాల్సిన అవసరాన్ని బుడమేరు విలయం నొక్కిచెప్పింది. భవిష్యత్తులో ఇంతకుమించిన జల ప్రళయాలొచ్చినా.. ఎదుర్కోవడానికి ఎంత సన్నద్ధంగా ఉండాలో చాటిచెప్పింది.

మారుతున్న కాలంలో.. మహానగరాలు వరద ముప్పు, ముంపులను ఎదుర్కొంటోన్న ఘట్టాలు కళ్లముందు కనిపిస్తూనే ఉన్నాయి. భారీ వర్షాలు, వరదలు సంభవించినపుడు ముంబయి, గుజరాత్, హైదరాబాద్‌లాంటి నగరాలు ఎలా విలవిల్లాడాయో చరిత్ర పుటల్లో స్పష్టంగా కనిపిస్తోంది. ఇప్పుడు –బెజవాడ వరదతో స్వయంగా అనుభవించాం. కృష్ణా నదికి ఒక ఒడ్డునున్న విజయవాడ నగరం శరవేగంగా విస్తరిస్తోంది. మరోఒడ్డున రాజధాని అమరావతి నగర నిర్మాణం వేగంగా జరగబోతోంది. ఈ రెండు నగరాలకు ముంపు సమస్య తలెత్తకుండా పటిష్టమైన రక్షణ కవచం అవసరమన్నదే ప్రస్తుత ప్రాధాన్యతాంశం. సాధారణానికి కాస్త ఎక్కువ వాన కురిస్తేనే విజయవాడలోని వీధులన్నీ కాల్వలవుతున్నాయి. బుడమేరు ముప్పు ఎప్పుడూ పొంచే ఉంటుంది. కృష్ణా నదికి భవిష్యత్తులో భారీ వరదలు పోటెత్తవన్న గ్యారెంటీ లేదు! వీటన్నింటినీ ఎదుర్కొనేందుకు బహుముఖ వ్యూహం అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. భారీ ఆర్థిక ప్రణాళికే అయినా.. ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా భావించి చేపట్టాని నిపుణులు సూచిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతోనో, ప్రపంచబ్యాంకు వంటి సంస్థల రుణ సహకారంతో మహానగరానికి రక్షణ కవచాన్ని నిర్మించాల్సిన అవసరాన్ని బలంగా ప్రస్తావిస్తున్నారు.

ప్రకాశం బ్యారేజీ ప్రస్తుత నీటి ప్రవాహ సామర్థ్యం 11.9 లక్షల క్యూసెక్కులు. 2009 అక్టోబరు 5న ప్రవహించిన 10.94 లక్షల క్యూసెక్కుల నీరే ఇప్పటి వరకూ రికార్డు. అయితే, సెప్టెంబరు 2న బ్యారేజీనుంచి రికార్డుస్థాయిలో 11.43 లక్షల క్యూసెక్కుల నీరు ప్రవహించింది. నాలుగు గంటలపాటు నిరంతరంగా సాగిన ప్రవాహం.. ఒక దశలో 12 లక్షల క్యూసెక్కులకు పెరిగే అవకాశముందన్న హెచ్చరికలూ జారీ అయ్యాయి. విజయవాడలోని కృష్ణలంకవంటి లోతట్టు ప్రాంతాల్ని వరద ముంచెత్తింది. పులిచింతల నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు మధ్యలో మున్నేరు, కట్టలేరు, వైరా, పాలేరు, కీసర, బుడమేరు వంటి వాగులు వచ్చి కృష్ణాలో కలుస్తాయి. భవిష్యత్‌లో క్యాచ్మెంట్ ఏరియాలో భారీ వర్షాలు పడితే వాగులు పొంగి.. ప్రకాశం బ్యారేజీకి ఇప్పటికంటే ఎక్కువ వరద పోటెత్తే ప్రమాదం లేకపోలేదు. ఈ అంచనాల నేపథ్యంలో.. ప్రకాశం బ్యారేజీ డిశ్చార్జ్ సామర్థ్యాన్ని కనీసం 15 లక్షల క్యూసెక్కులకు పెంచేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రస్తావిస్తున్నారు. వరద నష్టాల అంచనాకు వచ్చిన కేంద్ర బృందానికి సైతం.. ముఖ్యమంత్రి ఇదే విషయాన్ని విస్పష్టంగా వివరించడం ఇక్కడ ప్రస్తావనార్హం. బ్యారేజ్ డిశ్చార్జ్ సామర్థ్యాన్ని పెంచుకోవడానికి తగిన ఆర్థిక సాయం కేంద్రం నుంచి తీసుకోవాలన్నది చంద్రబాబు ఆలోచన. పులిచింతల నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు కృష్ణా నది పొడవు 80కి.మీ.లకు పైగాఉంది. ప్రకాశం బ్యారేజీకి ఎగువన 23వ కి.మీ. వద్ద వైకుంఠపురంలో 10 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో మరో బ్యారేజీ నిర్మించొచ్చు. అది ప్రకాశం బ్యారేజీకి వరద పోటెత్తకుండా అడ్డుకోవడంతోపాటు, అక్కడ నిల్వ చేసే నీరు ఈ ప్రాంత సాగు, తాగునీటి అవసరాలకు ఉపయోగపడుతుంది. బ్యారేజీకి దిగువన 16 కి.మీ.ల వద్ద చోడవరం సమీపంలో 1.70 టీఎంసీల సామర్థ్యంతో ఒకటి, 67 కి.మీ.ల దిగువన బండి కొల్లంక వద్ద 4.70 టీఎంసీల సామర్థ్యంతో మరో బ్యారేజీ నిర్మించుకునే అవకాశముంది. భవిష్యత్‌లో రాజధాని అమరావతికి ముంపు ప్రమాదం లేకున్నా.. కృష్ణా కరకట్టలను బలోపేతం చేయాల్సి ఉంది. భవిష్యత్‌లో వరద ఉధృతి పెరిగినా.. రాజధాని నగర వాసులు ఎలాంటి భయాందోళనలు లేకుండా ధైర్యంగా ఉండాలంటే.. కరకట్టలు బలహీనపడిన ప్రాంతాలను గుర్తించి బలోపేతం చేయక తప్పదు. ప్రకాశం బ్యారేజీ వద్ద 15 లక్షల క్యూసెక్కుల ప్రవాహం వచ్చినా.. రాజధానిలోకి చుక్క నీరు ప్రవేశించకుండా రాజధాని పొడవునా పటిష్టమైన కాంక్రీట్ కట్టడం నిర్మించడం మరింత ఉపయుక్తం.

కొండవీటివాగుకు మెరుపులా వచ్చే వరదల నుంచి ప్రజల్ని అప్రమత్తం చేసేందుకు సీడబ్ల్యూసీ అబ్జర్వేటరీని ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుంది. బుడమేరు వాగు పుట్టుకు ప్రదేశం నుంచి కొల్లేరులో కలిసే వరకు అవసరమైన మేరకు వెడల్పు చేయడం, వాగులో పూడిక, ప్రవాహ మార్గంలోని అనధికారిక కట్టడాలు, ఆక్రమణల తొలగింపు.. ఇవన్నీ ప్రభుత్వం ముందున్న సవాళ్లే. అంతకంటేముందు, వెలగలేరు హెడ్ రెగ్యులేటర్ వద్ద బుడమేరు డిశ్చార్జి సామర్థ్యాన్ని 25 వేల క్యూసెక్కులకు పెంచడం, బుడమేరు డైవర్షన్ కెనాల్ సామర్థ్యాన్ని 40 వేల క్యూసెక్కులకు పెంచడం, గత ప్రభుత్వం నిలిపివేసిన బుడమేరు విస్తరణ పనుల్ని తక్షణం పూర్తి చేయడంలాంటి చర్యలతో భవిష్యత్ ముప్పునుంచి మహానగరాన్ని సంరక్షించుకునే అవకాశం ఉంటుంది.

# గత పాపాలే వైసీపీ నేతలను వెంటాడుతున్నాయి

- మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి



ఒంగోలు(చైతన్యరథం): గత ఐదేళ్ల పాలనలో చేసిన పాపాలే వైసీపీ నేతలను వెంటాడుతున్నాయని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు విచ్చలవిడిగా వైసీపీ చేసిన తప్పులపైనే ఇప్పుడు చట్టప్రకారం కేసులు నమోదవుతున్నాయన్నారు. మంత్రి డోలా ఆదివారం మీడియాతో మాట్లాడుతూ వైసీపీ నేతల మీద కూటమి ప్రభుత్వం అక్రమంగా కేసులు పెట్టడం లేదని స్పష్టం చేశారు. వైసీపీ నేతలు గతంలో చేసిన తప్పులపై కేసులు పెట్టి విచారిస్తున్నారని వివరించారు. గతంలో వరదలు వస్తే అప్పటి సీఎం జగన్ మోహన్ రెడ్డి వారం రోజుల తర్వాత బయటకు వచ్చేవారని అన్నారు. విజయవాడలో వరద వస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు సహా, మంత్రులు, ఎమ్మెల్యేలు క్షేత్రస్థాయిలో తిరుగుతూ తెలిపారు. కాలువ కట్టల మీద మట్టిని కూడా వైసీపీ నాయకులు దోచుకెళ్లారని అన్నారు. విజయవాడ వరద పాపం జగన్‌దేనని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు జేసీబీ మీద ముంపు ప్రాంతాల్లో తిరిగి పరిస్థితిని చక్కదిద్దారని చెప్పారు. నాలుగు అడుగుల వరద నీటిలో కూడా చంద్రబాబు తిరిగారని అన్నారు. వరద బాధితులకు జగన్ ఇస్తామని చెప్పిన కోటి రూపాయలు ఎవరికి ఇచ్చారో చెప్పాలని మంత్రి బాల వీరాంజనేయ స్వామి ప్రశ్నించారు. బుడమేరుకు మరోసారి గండి పడిందని శనివారం తప్పుడు ప్రచారం చేసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారని అన్నారు. మెడికల్ కాలేజీలు రద్దు చేయడం లేదని తెలిపారు. మెడికల్ కాలేజీల్లో విద్యార్థులకు సౌకర్యాలు కల్పిస్తున్నామని మంత్రి బాల వీరాంజనేయ స్వామి వెల్లడించారు.

# పోలీసుల కస్టడీకి నందిగం సురేష్



విజయవాడ: టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో అరెస్టయిన మాజీ ఎంపీ, వైసీపీ నేత నందిగం సురేష్‌ను విచారణ కోసం మంగళగిరి పోలీసులు రెండు రోజుల పోలీసు కస్టడీకి తీసుకున్నారు. ఈ కేసులో నందిగం సురేష్‌ను అరెస్టు చేసిన తర్వాత పోలీసులు విచారించారు. పొంతనలేని సమాధానాలు చెప్పడంతో ఆయన నుంచి మరింత సమాచారం రాబట్టేందుకు పోలీసులు కస్టడీ కోరుతూ మంగళగిరి న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. పోలీసుల వాదనలను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం కస్టడీకి అనుమతించింది. ఈ నేపథ్యంలో ఆదివారం గుంటూరు జిల్లా జైలు నుంచి నందిగం సురేష్‌ను అదుపులోకి తీసుకొని గుంటూరు ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం మంగళగిరికి తీసుకొచ్చారు. మంగళగిరి గ్రామీణ పోలీస్ స్టేషన్ లో ఆయనను విచారించనున్నారు. ఈనెల 17 మధ్యాహ్నం ఒంటిగంటకు జిల్లా జైలుకు తరలించనున్నారు. ఈ నేపథ్యంలో మంగళగిరి పోలీస్ స్టేషన్ వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు.

## రాష్ట్రంలో అందుబాటులో 14,00,415 మెట్రిక్ టన్నుల ఇసుక

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలోని 24 ఇసుక నిల్వ కేంద్రాలలో సోమవారం నాటికి 14,00,415 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందని వాణిజ్య పన్నుల శాఖ చీఫ్ కమిషనర్, గనులు, అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు. అదివారం 1665 మెట్రిక్ టన్నుల ఇసుక కోసం రాష్ట్ర వ్యాప్తంగా 282 మంది దరఖాస్తు చేసుకోగా, వారిరందరికీ ఇసుకను సరఫరా చేసామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న వాతావరణ పరిస్థితులు, వరద ప్రభావిత ప్రాంతాల వల్ల ఇసుక నిల్వలు తగ్గుముఖం పడుతున్నాయని, వర్షాకాలం ముగిసిన తరువాత ఇసుక నిల్వలకు కొరత ఉండబోదని మీనా తెలిపారు. పలు చోట్ల రహదారులు దెబ్బతిన్న పరిస్థితిలో ఇసుక రవాణాకు సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని, వినియోగదారులు తమవంతు సహకారం అందించాలని విన్నవించారు. పలు రీచ్‌ల నుండి ఇసుక సరఫరా నిలిచిపోయిందని, వర్షాలు తగ్గి, రవాణా పరిస్థితులు మెరుగైన తురువాత పూర్తి స్థాయిలో ఇసుక అందుబాటులోకి వస్తుందని మీనా తెలిపారు.

# మెడికల్ కాలేజీలపై జగన్ చెప్పేవన్నీ అబద్ధాలే

- మంత్రి సత్యకుమార్ ధ్వజం

అమరావతి(చైతన్యరథం):జగన్ లాంటి అసమర్ధ వ్యక్తి అప్పుడు సీఎం ఎలా అయ్యా రో అర్థం కావటం లేదని వైద్య, ఆరోగ్య శాఖల మంత్రి సత్యకుమార్ అన్నారు. ఏపీ లో గతంలో 17 వైద్య కళాశాలల నిర్మా ణాన్ని ప్రారంభించి, నాలుగేళ్లయినా ఒక్కటీ పూర్తి చేయలేదని మండిపడ్డారు. మెడికల్ కాలేజీలపై జగన్‌రెడ్డి,వైసీపీ నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారంపై ఆదివారం ఎక్స్ వేదిక గా మంత్రి సత్యకుమార్ స్పందించారు. జగన్ హయాంలో ప్రారంభమైన మెడికల్ కాలేజీల్లో సగానికి పైగా కళాశాలల నిర్మా ణం పునాది దశలోనే ఉందన్నారు. నిర్మా ణం పూర్తి కాకుండానే గతేదాది రాజ మహేంద్రవరం కళాశాలను ప్రారంభించారని గుర్తు చేశారు. ప్రస్తుతం రెండో సంవత్సరం విద్యార్థులకు తరగతి గదులు లేవని.. తాత్కాలిక భవనాల్లో నడపాల్సిన పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. పులివెందుల మెడికల్ కాలేజీ నిర్మాణం కూడా ఇంకా పూర్తి కాలేదన్నారు. పులివెందుల వైద్య కళాశాలలో 48 శాతం బోధనా సిబ్బంది లేరు. విద్యార్థులను ఎక్కడ చదివించాలి. చెట్ల కిందా? గదులు ఏర్పాటు చేసినా.. ప్రొఫెసర్లు లేకుండా పాఠాలు ఎవ రు చెబుతారు? జగన్ చెబుతారా? తరగది గదులు లేవంటే ఎలాగోలా సర్దుకుపోతాం... మరి బోధనా సిబ్బంది లేకపోతే పాఠాలు ఎవరు చెబుతారు. విద్యార్థుల భవి ష్యత్తుతో ఎందుకు ఆడుకోవాలనుకున్నారు? అసత్యాలు ప్రచారం చేస్తున్నారనే 11 సీట్లు ఇచ్చారు. ప్రజాభిప్రాయాన్ని అర్థం చేసుకుని ఇకనైనా మారండి. లేదంటే ప్రజలు బెంగుళూరు పాలస్ దాకా తరిమికొడ



తారని మంత్రి సత్యకుమార్ అన్నారు.

### అంతులేని నిర్లక్ష్యం

రాష్ట్రంలో మెడికల్ కాలేజీల దుస్థితికి మాజీ సీఎం జగనే కారణమని మంత్రి సత్యకుమార్ మండిపడ్డారు. 17 ప్రభుత్వ వైద్య కళాశాలలు నిర్మిస్తామని నానా ఆర్భాటం చేసిన జగన్, వాటిపై పూర్తి నిర్లక్ష్యం వహించారని ధ్వజమెత్తారు. ఈ కాలేజీల ను రూ.8,480 కోట్లతో నిర్మించాలని గత ప్రభుత్వం భారీ ప్రణాళికవేసి చతికిలపడిం దని ఎద్దేవాచేశారు. ఇందులో రూ.4,948 కోట్లు నాబార్డు, సీఎస్ఎస్ కింద కేంద్రం ఇచ్చేందుకు ముందు కొచ్చాయన్నారు. ఐదేళ్ల పాలనలో రూ.2,125 కోట్ల పనులు (25శాతం) మాత్రమే గత ప్రభుత్వం చేయ గలిగిందని తెలిపారు. అందులో రూ.1,415 కోట్ల బిల్లులే చెల్లించారని, ఇంకా రూ.674కోట్ల బిల్లులు వివిధ నిర్మాణ సంస్థలకు జగన్ ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని మంత్రి వివరించారు. పెండింగ్ బిల్లులు చెల్లిస్తే తప్ప కాలేజీల నిర్మాణం చేపట్టలేమని ఆ సంస్థలు తేల్చిచెప్పేశాయ ని అన్నారు.గతంలో చెల్లించిన రూ.1,415 కోట్లలో ఒక్క రూపాయి కూడా వైసీపీ ప్రభుత్వం ఇవ్వలేదని, కేంద్రం సీఎస్ఎస్ కింద, నాబార్డు విడుదల చేసిన నిధులతో చెల్లింపులు చేసేసి, తాము ఏదో చేసినట్లు జగన్ చెప్పుకుంటున్నారని ఆరోపించారు. తన సొంత నియోజకవర్గం పులివెందుల కాలేజీపై కూడా ఆయనకు చిత్తశుద్ధి లేదని, ఇప్పటికీ ఆ కాలేజీ పనులు పూర్తి చేయలేదని 47.5 శాతం వైద్య సిబ్బంది, 36.92 శాతం ట్యూటర్ల కొరత ఉందని ఎన్ఎంసీ అభ్యంతరం వ్యక్తం చేసిందని చెప్పారు. ఈ లోటులను మూడు నెలల వ్యవధిలో కూటమి ప్రభుత్వం ఎలా పూర్తి చేయగలదో జగనే చెప్పాలన్నారు.

### జగనే బాధ్యుడు

రెండోదశలో నిర్మించాల్సిన మరో 4 కాలేజీలు, మూడోదశలో నిర్మించాల్సిన 6 కాలేజీల పరిస్థితి ఇంకా దారుణంగా ఉంద ని మంత్రి సత్యకుమార్ తెలిపారు. పాత మెడికల్ కాలేజీల్లో ఉన్న సిబ్బందిని కొత్త కాలేజీకి బదిలీ చేసి పాతవాటిలో వైద్య విద్య, వైద్య సేవల నాణ్యతను కూడా జగన్ ప్రభుత్వం చెడగొట్టిందని ఆరోపించారు. ఈ విద్యా సంవత్సరంలో మెడికల్ కాలేజీ ల్లో ప్రవేశాలు చేపట్టకపోవడానికి కేవలం జగనే బాధ్యుడని మంత్రి స్పష్టం చేశారు. కచ్చితంగా 17 మెడికల్ కాలేజీల్లోనూ అడ్మి షన్లు చేపడతామని మంత్రి సత్యకుమార్ హామీ ఇచ్చారు.

# విపత్తుల్లో ముందుండి నడిపించే నాయకుడు సీఎం చంద్రబాబు

- ఎమ్మెల్యే బొండా ఉమా ప్రశంసలు
- సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

విజయవాడ(చైతన్యరథం): విపత్తుల సమయాల్లో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవటంలో,ప్రభావిత ప్రాంతాల్లో సహా యక చర్యలు చర్యలు చేపట్టి, బాధితులను ఆదుకోవటంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు సాటి వచ్చే నాయకుడు లేరని విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమా మహేశ్వరరావు అన్నారు. ఇటీవల విజయ వాడను బుడమేరు వరద ముంచెత్తిన సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పని తీరు అద్భుతంగా ఉందన్నారు. అన్ని ప్రభు త్వ శాఖలనూ సమన్వయం చేసి వరద బాధితులను ఆదుకున్న తీరుపై దేశవ్యాప్తంగా సీఎంపై ప్రశంసలు కురుస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం విజయవాడ సింగ్‌నగర్‌లో సీఎం చంద్రబాబు చిత్రపటానికి బొండా ఉమా, టీడీపీ నేతలు పాలాభిషేకం చేశారు. వరద బాధితులకు సేవలు అందించిన వివిధ శాఖల సిబ్బంది ని ఎమ్మెల్యే బొండా ఉమా ఘనంగా సన్మా నించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొండా ఉమా మాట్లాడుతూ.. వరద సహాయక చర్యల ద్వారా సీఎం చంద్రబాబు పాలనా దక్షత ఎంతో అందరికీ అర్థమయ్యిందన్నా రు. నాయకుడు అంటే తాను నడుస్తూ, నడిపించే వారని చంద్రబాబు ఆచరించి చూపించారు. వరదలు వచ్చిన మొదటి రోజు ఈ నెల 1వ తేదీ ఒక్కసారిగా వరద ఉద్ధృతి పెరిగిపోయింది. భారీగా నీరు ముంచెత్తడంతో ప్రజలు అల్లాడిపోయారు. ముంపు ప్రాంతాలను చూసిన ముఖ్యమంత్రి చలించిపోయారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని తన కార్యాలయంగా చేసుకుని 10రోజులు నిరంతరాయంగా పని చేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో స్వయంగా పర్యటించి సహాయ చర్యలను నిరంతరం పర్యవేక్షించారు. ఎంపీ కేశినేని చిన్నిని, నన్ను, మంత్రులు అందరినీ ముంపు ప్రాంతాలకు పంపించారు. విజయవాడలో ముంపునకు గురైన ప్రతి డివిజన్‌కు మంత్రులు, ఐఏఎస్ అధికారులను ఇన్‌ఛార్జులుగా నియమించారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బందిని సీఎం రంగంలోకి దింపారు. 10రోజులపాటు ఆహారం, నీరు, పండ్లు, పాలను వరద బాధితులకు అందేలా చేశారు. ఇప్పుడు కూడా సర్వే చేయించి బాధితులను ఆదుకునేలా చర్యలు చేపట్టారు. సీఎం చంద్రబాబు ఈ వయసులోనూ వరద నీటిలో నడుస్తూ,



తడుస్తూ, ట్రాక్టర్, జేసీబీలు ఎక్కి ముంపు ప్రాంతాల్లో పర్యటించారు.

ప్రజల బాధను స్వయంగా చూశారు. వారిని ఆదుకునేందుకు అన్ని చర్యలూ చేపట్టారు. కానీ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాత్రం తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చుని చోద్యం చూశారు. పైగా ఇంత కష్టపడిన మా ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేశారు. అయినప్పటికీ వైసీపీ నేతల మాటలు పట్టించుకోకుండా మా పార్టీ అధినేత స్ఫూర్తితో వేలాదిమంది టీడీపీ నేతలు, స్వచ్ఛంద సంస్థలు బాధితులకు అండగా నిలిచారని ఎమ్మెల్యే బొండా ఉమా అన్నారు.



# ఎడ్ల పరుగు పోటీలను వినోదంగానే చూడాలి

◆పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ సూచన

పూతలపట్టు, చైతన్యరథం: ఎడ్ల పరుగు పోటీలను కేవలం వినోదంగా మాత్రమే చూడాలని పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ అన్నారు. యాదమరి మండలం ఎగువ పాతపాళ్యం గ్రామంలో ఆదివారం ఎడ్ల పరుగు పోటీలను నిర్వహించారు. ఎగువ పాతపాళ్యం గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఈ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మురళీమోహన్‌కు మండల నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మురళీమోహన్ మాట్లాడుతూ.. ఎడ్ల పరుగు పందేలను కేవలం వినోదంగా మాత్రమే చూడాలన్నారు. పరుగు పందెల సమయంలో వీక్షకులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో యాదమరి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మురార్జీ యాదవ్, జిల్లా వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు విజయేంద్ర యాదవ్ మరియు మండల నాయకులు, కార్యకర్తలు, ఎగువ పాతపాళ్యం గ్రామస్తులు పాల్గొన్నారు.





# వరదల్లో బురద రాజకీయాలా?

◆జగన్‌పై మంత్రి కొలుసు పార్థసారధి ఆగ్రహం

◆ ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో వెయ్యి కిట్లు పంపిణీ

◆వరద బాధితులను ఆదుకుంటున్న స్వచ్ఛంద సంస్థలకు కృతజ్ఞతలు

◆విజయవాడ రూరల్ మండలంలో మంత్రి పార్థసారథి, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పర్యటన

విజయవాడ రూరల్, చైతన్యరథం: వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి వరదల్లో బురద రాజకీయాలు చేస్తున్నారని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి మండిపడ్డారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి ఊర్మిళనగర్ కరకట్ట, రామరాజ్యనగర్, రామరాజ్యనగర్ రైలు కట్ట ప్రాంతాల్లో ఆదివారం మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మంత్రి పార్థసారధితో కలసి విస్తృతంగా పర్యటించారు. గొల్లపూడి రామరాజ్యనగర్, రైల్వే కరకట్ట ఏరియాలోని తీవ్ర వరద ప్రభావిత ప్రాంతాల్లో నివాసం ఉంటున్న బాధిత కుటుంబాలకు ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ సౌజన్యంతో దుస్తులతో కూడిన నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ఇంతటి వరద ఉపద్రవం రావడానికి గత వైసీపీ ప్రభుత్వమే ప్రధాన కారణమన్నారు. వైసీపీ ప్రజల్లో పూర్తిగా మనుగడ కోల్పోయిందన్నారు. వరద బాధితులను ఆదుకోవడానికి సీఎం చంద్రబాబు ఎంతో కష్టపడ్డారని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ, వరద బాధిత కుటుంబాలను ఆదుకుంటున్న స్వచ్ఛంద కృతజ్ఞతలు తెలిపారు. బుడమేరు ఆధునికీకరణకు టీడీపీ ప్రభుత్వ హయాంలోనే పరిపాలన అనుమతులు ఇచ్చారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రూ.220 కోట్ల అంచనాలతో పనులకు శంకుస్థాపన చేస్తే రూ.23 కోట్ల పనులు పూర్తి కాగానే ఆధునికీకరణ పనులు నిలిపివేశారని అన్నారు. దీనివల్ల బుడమేరు వరద ఉపద్రవం అంతా మైలవరం నియోజకవర్గంతో పాటు విజయవాడపై పడిందన్నారు. వదరల కారణంగా మృతి చెందిన వారి కుటుంబాలకు కూడా 40 గంటల వ్యవధిలోనే ఆర్థిక సాయం అందజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు పాల్గొన్నారు.

# త్వరలోనే అన్నదాతలకు నష్టపరిహారం

◆మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ వెల్లడి



మైలవరం, చైతన్యరథం: అతి త్వరలోనే అన్నదాతలకు నష్టపరిహారం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు. జి.కొండూరు మండలం కవులూరు గ్రామంలో వరదలకు దెబ్బతిన్న పంటలను ఎమ్మెల్యే కృష్ణప్రసాద్, మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి అక్కల రామ్మోహనరావు ఆదివారం పరిశీలించారు. బాధిత రైతులతో మాట్లాడారు. బుడమేరు వరద తీవ్రస్థాయిలో వచ్చి పంట పొలాలను ముంచేసిందని రైతులు ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ మాట్లాడుతూ అధైర్యపడవద్దని, ప్రభుత్వం అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. కవులూరులో వరద బాధిత రైతులందరినీ ఆదుకుంటామన్నారు. అధికారులు పంట నష్టం వివరాలు నమోదు చేస్తున్నారని పేర్కొన్నారు. గత రెండు వందల ఏళ్ల చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా బుడమేరుకు వరదనీరు ఉప్పెనలా వచ్చిందన్నారు. పొలాలను మినహాయిస్తే కవులూరు గ్రామానికి వరద ముంపు తప్పిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బాధిత రైతులను ఆదుకోవటానికి ప్రత్యేకంగా చర్యలు చేపట్టారన్నారు.

ముందుగా కొండపల్లి-శాంతినగర్ రహదారికి యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపడతామని పేర్కొన్నారు. కవులూరుకు తాగునీరు సరఫరా చేసేందుకు ప్రత్యేకంగా ట్యాంకర్లు ఏర్పాటు చేశామన్నారు. పైపులైనుకు మరమ్మతు పనులు కూడా చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించామన్నారు. తారకరామా ఎడమ కాలవను పరిశీలించారు. దానికి పడిన గండ్లు పరిశీలించారు. కవులూరు నుంచి వెలగలేరు, తాడేపల్లి రహదారి మరమ్మతులు కూడా చేస్తామన్నారు. డొంకలు కూడా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.



# వరద బాధిత కుటుంబాలకు ఆసరా

◆ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ భరోసా

జగ్గంపేట, చైతన్యరథం: ఏలేరు వరదతో నష్టపోయిన ప్రతి కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. ఆదివారం కిర్లంపూడి మండలం సోమవరం గ్రామంలో వరద బాధితులకు 25 కేజీల బియ్యం, పామాయిల్, కందిపప్పు, బంగాళదుంపలు, ఉల్లిపాయలు, పంచదార తదితర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ ఏలేరు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి వరద బాధితులను పరామర్శించేందుకు రాజుపాలెం విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు తక్షణమే ఆపన్నహస్తం అందించారని తెలిపారు. నిత్యావసర వస్తువులతో పాటు ప్రతి వ్యక్తికి జత దుస్తులు, నాలుగు రోజులపాటు నీళ్లలో ఉన్న ఇళ్లకు 10 వేల రూపాయలు, హెక్టారుకు రైతులకు 25 వేల రూపాయలు అందించేందుకు చర్యలు తీసుకున్నారని చెప్పారు. ఏలేరు ముంపు ప్రాంతాల్లో శాశ్వత నివారణకు కూడా చర్యలు చేపట్టేందుకు ముఖ్యమంత్రి సిద్ధంగా ఉన్నారని దానికి ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు. ఇర్రిపాక నుండి ముక్కొల్లు వరకు ప్రొటెక్షన్ వాల్ నిర్మించేందుకు 25 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వం వరద బాధితులను అన్ని విధాల ఆదుకుంటుంటే పులివెందుల ఎమ్మెల్యే జగన్‌రెడ్డి మొసలి కన్నీళ్లు కారుస్తూ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నాడని ఎమ్మెల్యే విమర్శించారు. ఈ కార్యక్రమంలో చదరం చంటిబాబు, జంపన సీతారామచంద్ర వర్మ, పాలంశెట్టి మురళీకృష్ణ, కంచుమర్తి రాఘవ, సర్పంచ్ జ్యోతుల సీతామహాలక్ష్మి, గంగిరెడ్ల దొరబాబు, సూతి శ్రీను, మంచి కంటి శ్రీను, కరణం వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

◆ఎమ్మెల్యే కుమార్ రాజా భరోసా



పామర్రు, చైతన్యరథం: కృష్ణా నదికి సంభవించిన వరద కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆదుకుంటుందని పామర్రు శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా తెలిపారు. ఆదివారం తోటవల్లూరు మండలంలోని వల్లూరుపాలెం గ్రామ శివారు కాళింగదిబ్బ, రొయ్యూరు, శివారు తోడేలుదిబ్బ గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఇటీవల కృష్ణా నదికి వచ్చిన వరదల కారణంగా నష్టపోయిన పంటలను ఆయన పరిశీలించారు.

అనంతరం ఆయా గ్రామాల్లో రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నష్టపోయిన వరి పంటకు ఎకరానికి పదివేల రూపాయలు చొప్పున ఇస్తామని ఇప్పటికే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రకటించారని తెలిపారు. వాణిజ్య పంటలకు సంబంధించి ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. ప్రభుత్వ నిర్ణయం వెలువడిన వెంటనే నష్టపోయిన రైతాంగానికి పూర్తిస్థాయిలో పరిహారం అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే ఆయా గ్రామాల్లో వరద కారణంగా నష్టపోయిన బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు, కాస్మోటిక్స్‌ను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్ , తెలుగుదేశం పార్టీ నాయకులు వీరంకి వెంకట గురుమూర్తి , లుక్క రేణుకరావు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# గొల్లలపాలెం సమస్యలు పరిష్కరించాలి

◆ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారికి సర్పంచ్ విజ్ఞప్తి

శృంగవరపుకోట, చైతన్యరథం: ఎస్ కోట నియోజకవర్గం గొల్లలపాలెం గ్రామంలోని సమస్యలను పరిష్కరించాలని ఆ గ్రామ సర్పంచ్ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం లక్కవరపుకోట మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేను గొల్లలపాలెం సర్పంచ్, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామంలో జలజీవన్ పథకంలో భాగంగా ఇంటింటికి కొళాయి ఇవ్వాలని, స్కూల్‌కు ప్రహరీగోడ నిర్మించాలని, అంగన్వాడి భవన నిర్మాణం, రేషన్ కోసం గొల్లలపాలెం గ్రామంలో రేషన్ డిపో ఏర్పాటు చేయాలని, గ్రామంలో సిమెంట్ రోడ్ల నిర్మాణం, డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నందున తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే స్కూల్ నిర్మాణం కోసం ఇచ్చిన భూమిని వైసీపీ ప్రభుత్వంలో జగనన్న కాలనీల కోసం ఇవ్వడం జరిగిందని, ఆ భూమిని మళ్లీ స్కూల్ నిర్మాణానికి కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే లలితకుమారికి వినతిపత్రం అందజేశారు.





# త్వరలోనే రెడ్‌క్రాస్ సొసైటీ నిర్మాణాలు పూర్తి

◆ కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి

◆ భూములను పరిశీలించిన మంత్రులు

పెనుకొండ, చైతన్యరథం: త్వరలోనే రెడ్‌క్రాస్ సొసైటీ నిర్మాణాలన్నింటినీ పూర్తిచేస్తామని కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం పాలసముద్రం సమీపంలో నాసన్ కంపెనీకి ఎదురుగా ఉన్న భూమిని మంత్రి సత్యకుమార్ యాదవ్ బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మతో కలసి ఆదివారం పరిశీలించారు. రెడ్‌క్రాస్ సొసైటీకి కేటాయించిన భూమిని పరిశీలించి నిర్మాణం గురించి మంత్రులు చర్చించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ సకాలంలో నిర్మాణాలు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. బ్లడ్ బ్యాంకు , డయాలసిస్, కాన్సర్ పరీక్షకు సంబంధించిన సదుపాయాలు ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. పెనుకొండ నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ఉన్న పీహెచ్‌సీలకు మెరుగైన సదుపాయాలు, నూతన భవనాల నిర్మాణం చేపట్టాలని, వైద్య సిబ్బందిని నియమించి వైద్య సేవలు ప్రజలకు మరింత మెరుగుపరచాలని మంత్రి సత్యకుమార్ కు మంత్రి సవితమ్మ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, బీజేపీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప, జీఎం శేఖర్, స్థానిక తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వరద బాధితులకు ప్రభుత్వం అండ

◆ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు

◆ మృతుల కుటుంబాలకు పరిహారం చెక్కుల పంపిణీ

విజయవాడ, చైతన్యరథం: వరదలతో తీవ్రంగా నష్టపోయిన బాధితులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నివిధాలా కృషి చేస్తున్నారని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరావు తెలిపారు. ఇటీవల సంభవించిన వరద ముంపుతో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన పరిహారాన్ని ఆదివారం ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు అందజేశారు. 63వ న్యూ రాజీవ్ నగర్‌కు చెందిన కుప్పల దుర్గారావు, 27వ డివిజన్ బావాజీ పేట 5వ లైన్‌కు చెందిన దరా మహేష్ బాబు వరదల్లో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉమా మాట్లాడుతూ, వరదలతో ప్రజలకు అంతులేని కష్టం.. అపార నష్టం వాటిల్లిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వరద బాధితులను ఆదుకునేందుకు అన్నివిధాలా కృషి చేస్తున్నారని అన్నారు. అక్కడక్కడ వైసీపీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని ప్రజలకు హితవు పలికారు. సెంట్రల్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు వరదల కారణంగా చనిపోయిన 10 మంది కుటుంబాలకు చంద్రబాబు ప్రభుత్వం 5 లక్షల రూపాయల చెక్కులు అందజేసిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ చింత శిరీషదేవి, తెలుగుదేశం పార్టీ నాయకులు ఘంటా కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం

◆ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ప్రశంస

◆ వరద బాధితులకు దుస్తులు పంపిణీ



విజయవాడ, చైతన్యరథం: వరదల్లో నిరాశ్రయులైన వారికి ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థల వారు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని విజయవాడ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. ఆదివారం తూర్పు నియోజకవర్గం 12వ డివిజన్‌లోని సంజయ్ గాంధీనగర్ కాలనీలో వరద బాధితులకు దాతలు శ్రీనివాస్ రెడ్డి, వసుంధర డైమండ్స్ వారు అందించిన 600 దుప్పట్లు, లుంగీలు, చీరలు, కండువాలను ఎమ్మెల్యే గద్దె రామమోహన్, జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ వరద అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామమోహన్, అనురాధ మాట్లాడుతూ కృష్ణానదికి, బుడమేరుకు వరద రూపంలో విపత్తు వచ్చి నగరంలోని ప్రజల జీవితాలను ఛిన్నాభిన్నం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. వరదల నుంచి ప్రజలను కాపాడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. ఎంతో కష్టపడ్డారని అన్నారు. ఒకవైపు వరదపై సమీక్షలు, మరోవైపు వరద బాధితులకు సహాయ కార్యక్రమాలను చేపట్టారని చెప్పారు. వరద బాధితులను ఆదుకోడానికి స్వచ్ఛంద సంస్థలు అందించిన సేవలు అభినందనీయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పొట్లూరి సాయిబాబు, శాయన సత్యనారాయణ, ఏకాంబరం, మేదరమెట్ల నారాయణ, కొండవీటి లక్ష్మీప్రసాద్, కామినేని రవి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

**నిత్యావసర సరుకుల పంపిణీ**

8వ డివిజన్ ఇస్రాయిల్‌పేటలో వరద ముంపు బాధితులకు రౌండ్ టేబుల్ ఇండియా, లేడీస్ సర్కిల్ ఇండియా వారు అందించిన 500 నిత్యావసర సరుకుల కిట్లను గద్దె క్రాంతికుమార్ అందజేశారు.



# అక్షయపాత్ర ఫౌండేషన్ సేవలు స్ఫూర్తిదాయకం

◆ మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ కితాబు

◆ వెల్లటూరులో నిత్యావసర సరుకుల కిట్ల పంపిణీ

మైలవరం, చైతన్యరథం: ఆపదలో ఉన్న వారిని ఆదుకోవటం సామాజిక బాధ్యతగా భావించి ప్రజలకు విశేష సేవలందిస్తున్న ఆధ్యాత్మిక సంస్థ అక్షయపాత్ర ఫౌండేషన్ సేవలు స్ఫూర్తిదాయకమని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. జి.కొండూరు మండలంలోని వెల్లటూరు శివారు భీమవరపాడు గ్రామంలో ఆదివారం వరద బాధితులకు నిత్యావసర వస్తువుల 800 కిట్లను ఎమ్మెల్యే కృష్ణప్రసాద్, ఫౌండేషన్ స్వామీజీలు, మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి అక్కల రామ్మోహనరావు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ మాట్లాడుతూ అక్షయపాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా 22 లక్షల మందికి, ఏపీలో 2 లక్షల మందికి ప్రతిరోజూ భోజనాలు ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. కోవిడ్ సమయంలో కూడా అక్షయపాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సేవలను అందించారన్నారు. స్వామీజీలను సత్కరించి, వారికి కొండపల్లి బొమ్మను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.



# వరద బాధితులను ఆదుకుంటాం

◆ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

జగ్గయ్యపేట, చైతన్యరథం: వరద బాధితులను అన్నివిధాలా ఆదుకుంటామని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్నారు. జగ్గయ్యపేట మండలం రావిరాల గ్రామంలో ఆదివారం వరద ముంపు ప్రాంతంలో నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే తాతయ్య పర్యటించారు. ఇంటింటికి తిరిగి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా గ్రామస్తులు వరదల కారణంగా జరిగిన నష్టాన్ని ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ వరద బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇవ్వాల్సిన పరిహారంపై అధికారులు నివేదిక రూపొందించారని తెలిపారు. అర్హులైన వారందరికీ నష్టపరిహారం అందిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ



కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, గ్రామ నాయకులు , అధికారులు పాల్గొన్నారు.